# క్రైస్తవ ఆరాధనకు పరిచయం

## పరీక్ష జవాబు కీ

shepherds
GLOBAL CLASSROOM

# విషయములు


1. ఆరాధనను నిర్వచించుట 4
2. దేవుడు మరియు ఆరాధకుడు 5
3. పాత నిబంధనలో ఆరాధన 6
4. క్రొత్త నిబంధనలో ఆరాధన 8
5. సంఘ చరిత్రలో ఆరాధన 10
6. ఆరాధనలో సంగీతం 12
7. ఆరాధనలో లేఖనము మరియు ప్రార్థన 14
8. ఆరాధన ప్రణాళికను సిద్ధపరచుట మరియు నడిపించుట 16
9. ఇతర ప్రశ్నలు 18
10. ఆరాధనా జీవనశైలి 19

# పాఠం 1

## ఆరాధనను నిర్వచించుట

1. ఈ పాఠం యొక్క ఆరంభములో మీరు ఆరాధన యొక్క మూడు నిర్వచనములు ఇవ్వబడినవి. మీరు కంటస్థం చేసిన నిర్వచనమును వ్రాయండి. (ఏదైనా ఒకటి)

    - ఆరాధన నిత్య దేవునికి మానవుడు ఇచ్చు కొనియాడు స్పందన అయ్యున్నది.
    - ఆరాధన దేవునికి చిత్తపూర్వకముగా స్పందిస్తూ మన హృదయములను పైకెత్తుట అయ్యున్నది.
    - ఆరాధన దేవుని సమస్తమునకు మన సమస్తముతో ఇచ్చు స్పందన అయ్యున్నది.

2. బైబిలానుసారమైన ఆరాధనలోని నాలుగు అంశములను వ్రాయండి. (ఏవైనా నాలుగు)

    - ఆరాధన అనగా గౌరవముతో అప్పగించుకొనుట.
    - ఆరాధన అనగా సేవ.
    - ఆరాధన అంటే స్తుతించుట.
    - ఆరాధన అంటే సహాయము చేయుట.
    - ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నది.

3. సమరయ స్త్రీ ఆరాధన యొక్క భౌతిక స్థానమును ఉపయోగిస్తే, యేసు **ఆత్మీయ** ఆరాధన స్థలమును చూపాడు.

4. కీర్తనలలో, ఆరాధనలోని ఆనందమును సూచించుటకు **స్తుతి** అను పదము తరచుగా ఉపయోగించబడింది.

5. యాకోబు మాటల ప్రకారం, పవిత్రమైన మరియు నిష్కళంకమైన ఆరాధనలో ఏ రెండు విషయములు ఉంటాయి?

    - ఆచరణాత్మక సేవ
    - అనుదిన విధేయత

6. ఆరాధన ప్రాముఖ్యమైనది అనుటకు నాలుగు కారణములను తెలుపండి.

    - ఆరాధనలో మనము దేవుని చూస్తాము.
    - ఆరాధనలో మనలను మనము చూచుకొని మార్పుచెందుతాము.
    - ఆరాధనలో మనము మన లోకమును చూస్తాము.
    - ఆరాధించుటకు విఫలమగుట మనలను దేవుని నుండి దూరము చేస్తుంది.

7. ఈ పాఠం ప్రకారం, దేవుడు అంగీకరించు ఆరాధనలోని మూడు లక్షణములు ఏమిటి?

    - యుక్తమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది.
    - యుక్తమైన ఆరాధన దేవునికి చెందవలసిన మహిమను చెల్లిస్తుంది.
    - యుక్తమైన ఆరాధన అనగా ఆత్మతోను సత్యముతోను ఆరాధన.

8. మీరు కంటస్థం చేసిన యోహాను 4:23-24ను వ్రాయండి.

    (కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 2

## దేవుడు మరియు ఆరాధకుడు

1. ప్రకటన 4వ అధ్యాయములో ఉన్న సృష్టికర్తయైన దేవుని గూర్చిన కీర్తనలో మనము నేర్చుకొను మూడు విషయములను తెలుపండి.

   - సృష్టికర్త సర్వాధికారి.
   - సృష్టికర్త పరిశుద్ధుడు.
   - సృష్టికర్త నిత్యుడు.

2. ప్రకటన 5వ అధ్యాయములో విమోచకుని ఆరాధించుటకు మూడు కారణములను తెలుపండి.

   - ఆయన ఏమైయున్నాడో అందును బట్టి మనము విమోచకుని ఆరాధిస్తాము.
   - ఆయన ఎక్కడ ఉన్నాడో అందును బట్టి మనము విమోచకుని ఆరాధిస్తాము.
   - ఆయన చేసియున్నదానిని బట్టి మనము మన విమోచకుని ఆరాధిస్తాము.

3. ప్రకటన గ్రంథము క్రైస్తవులకు ఇచ్చు ప్రధానమైన సందేశము ఏమిటి?

   దేవుని యొక్క అంతిమ విజయము

4. 15వ కీర్తన మూడు భాగములుగా విభాగించబడిన సాహిత్య కీర్తనయైయున్నది. మూడు భాగములను వ్రాయండి.

   ప్రశ్న: **ఎవరు ఆరాధించగలరు?**
   జవాబు: **ఆరాధకుని యొక్క వర్ణన**
   ముగింపు ఆలోచన: **ఆరాధకునికి ఒక వాగ్దానం**

5. తాను దేవుని సన్నిధిలో అతిథిని అని అర్థము చేసుకొను ఆరాధకుని యొక్క వైఖరి ఎలా ఉంటుంది?

   వినయము

6. కీర్తనలు 15:2-5 ప్రకారం నిజమైన ఆరాధకుని యొక్క రెండు ప్రాముఖ్యమైన గుణములు ఏవి?

   - నిజమైన ఆరాధకుడు దైవికమైన జీవితమును జీవిస్తాడు.
   - నిజమైన ఆరాధకుడు సమాజముతో సరియైన సంబంధము కలిగి జీవిస్తాడు.

7. యేసు పరిసయ్యులను వేషధారులు అని ఎందుకు పిలచాడు?

   - వారి ఆరాధన పైపై ఆరాధన, హృదయములో నుండి పుట్టినది కాదు.
   - వారి ఆరాధన మానవ పరంపర మీద ఆధారపడియున్నదిగాని, దేవుని ఆజ్ఞల మీద కాదు.

8. మీరు కంటస్థం చేసిన ప్రకటన 5:9-14ను వ్రాయండి.

   (కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 3

## పాత నిబంధనలో ఆరాధన

1. ఈ పాఠము నుండి, దేవుడు ఆరాధనను తిరస్కరించిన రెండు బైబిలు ఉదాహరణలను తెలుపండి. (ఏవైనా రెండు)

   - కయీను అర్పణ
   - అహరోను బంగారు దూడ
   - నాదాబు మరియు అబీహు అనధికారికమైన బలిని అర్పించారు
   - ఉజ్జియా ధూపము వేయుట
   - చెర-తరువాత యూదులు అర్పించిన హేయమైన బలులు

2. దేవునితో నడుచుట అను పదము ఆరాధనలో దేవునితో **సంబంధము** భాగమైయున్నది అని చూపుతుంది.

3. ఈ పాఠములో నుండి, దేవుడు కృపతో ఆయనను ఆరాధించుటకు అనుమతించిన ముగ్గురు అయోగ్యమైన ప్రజల పేర్లను వ్రాయండి.

   - ఆదాము మరియు హవ్వ
   - అబ్రాహాము
   - యాకోబు

4. నిజమైన ఆరాధన **విధేయతను** కోరుతుంది అని అబ్రాహాము ఇస్సాకును అర్పించుట చూపుతుంది.

5. హేబెలు ఆరాధన మరియు కయీను ఆరాధన మధ్య ఉన్న వ్యత్యాసము ఏమిటి?

   - హేబెలు విధేయతతో ఉత్తమమైన అర్పణను తెచ్చాడు.
   - కయీను తన బాధ్యతను వీలైనంత సులువైన విధానములో నెరవేర్చాలని కోరాడు.

6. బలి అర్పించబోవు జంతువు మీద ఆరాధకుడు తన చేతులు ఉంచుట యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

   ఇది ఆరాధకుని బలిలో మరణించిన జంతువుతో గుర్తించింది.

7. కీర్తనల గ్రంథములో, రెండు రకముల స్తుతులు ఉన్నాయి. దేవుని స్వభావము మరియు ఆయన చేసిన గొప్ప కార్యముల కొరకు చేయు స్తుతులను **వివరణాత్మక** స్తుతి అంటారు; ప్రత్యేకముముగా దేనిని తెలియజేయని స్తుతిని **ప్రకటనాత్మక** స్తుతి అని పిలుస్తారు.

8. దేవుని సందేశము యొక్క **ప్రకటించుట** ఆరాధన అని ప్రవక్తలు చూపారు.

9. ఆరాధనను గూర్చి ప్రవక్తలు ఇచ్చిన సందేశములోని మూడు విషయములను తెలుపండి.

   - వాస్తవికతలేని ఆచారము ఆరాధన కాదు.
   - నిజమైన ఆరాధన మన ఉత్తమమైన ప్రయత్నమును కోరుతుంది.
   - నిజమైన ఆరాధనలో సమస్త జీవితము భాగమైయున్నది.

**10.** ఆరాధనలోని రెండు అపాయకరమైన అసమతుల్యతలను తెలుపండి.

- అతిగా సామాన్యమైన ఆరాధన
- అతిగా అధికారికమైన ఆరాధన

**11.** మీరు కంటస్థం చేసిన మీకా 6:6-8ని వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 4

## క్రొత్త నిబంధనలో ఆరాధన

1. యేసు నిజమైన ఆరాధనకు మాదిరినిచ్చిన మూడు మార్గములను తెలుపండి. (ఏవైనా మూడు)

    - యేసు ఆరాధన స్థలమును ప్రేమించాడు.
    - దేవుడు మినహా ఎవరినైనా లేక దేనినైనా ఆరాధించుటకు యేసు నిరాకరించాడు.
    - యేసు అలవాటుగా ప్రార్థన చేసేవాడు.
    - యేసు నిజమైన ఆరాధనను వివరించాడు.
    - యేసు అబద్ధ ఆరాధనను గద్దించాడు.

2. నిజమైన ఆరాధనను గూర్చి యేసు యొక్క బోధన మరియు మాదిరి ఏమి జ్ఞాపకము చేస్తుంది?

    నిజమైన ఆరాధన కేవలం దేవునికి మాత్రమే చెందుతుంది.

3. ఏ రెండు వ్యాఖ్యలు ఆరాధన మరియు సువార్త ప్రకటన మధ్య సంబంధమును సంగ్రహిస్తాయి?

    - నిజమైన ఆరాధన సువార్త ప్రకటనను ప్రేరేపిస్తుంది.
    - ప్రభావవంతమైన సువార్త ప్రకటన ఆరాధకులను సృష్టిస్తుంది.

4. అపొ. 17వ అధ్యాయములో ఏథెన్సులోని అబద్ధ ఆరాధన ఎలా వర్ణించబడింది?

    - ఏథెన్సువారు బహు దేవతాభక్తిగలవారు.
    - ఏథెన్సువారు తెలియకుండా ఆరాధించారు.
    - ఏథెన్సువారు అసమర్థుడైన దేవతను ఆరాధించారు.

5. అపొ. 17వ అధ్యాయములో, నిజమైన దేవుడు ఎలా వర్ణించబడ్డాడు?

    - దేవుడు సృష్టికర్త.
    - దేవుడు సమీపమున ఉన్నాడు.
    - పశ్చాత్తాపపడుటకు నిరాకరించువారికి దేవుడు తీర్పుతీర్చుతాడు.
    - దేవుడు యేసును మృతులలో నుండి లేపియున్నాడు.

6. పత్రికలలో ఆదిమ క్రైస్తవ ఆరాధనలోని ఐదు మూలకములను తెలుపండి. (ఏవైనా ఐదు)

    - లేఖన పఠనం
    - వాక్యమును ప్రకటించుట
    - బహిరంగ ప్రార్థన
    - పాటలు
    - అర్పణలు
    - బాప్తిస్మము
    - ప్రభువు బల్ల

7. చిన్న ఆసియాలోని సంఘముల మధ్య కనిపించు ఆరాధనకు కలుగు ఆటంకములకు రెండు ఉదాహరణలను తెలుపండి.

- ప్రేమ లేకపోవుట
- అబద్ధ బోధ
- మృతతుల్యమైన క్రియలు
- ఆసక్తిలేమి

8. మీరు కంటస్థం చేసిన రోమా. 12:1-2ను వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 5

## సంఘ చరిత్రలో ఆరాధన

1. జస్టిన్ మార్టిర్ వర్ణించిన, రెండవ శతాబ్దపు ఆరాధనలోని మూడు మూలకములను తెలుపండి. (ఏవైనా మూడు)

- లేఖన పఠనము
- ప్రసంగము
- ప్రార్థన
- సంస్కారము
- బహుమతులను ఇచ్చుట

2. మధ్య యుగములలో ఆరాధనలోని మూడు బలహీనతలను వ్రాయండి. (ఏవైనా మూడు)

- ఆత్మీయత కంటే సౌందర్యము ప్రాముఖ్యమైయున్నది.
- ప్రజలు కూడికలను అర్థము చేసుకోలేకపోయారు.
- ప్రజలు కేవలం వీక్షకులుగా ఉండేవారుగాని, క్రియాత్మకముగా ఆరాధించేవారు కారు.
- సువార్త స్థానమును ఆచారములు తీసుకున్నాయి.

3. విశ్వాసుల యొక్క యాజకత్వమునకు సంబంధించి సంస్కరణ కాలములోని రెండు ప్రధానమైన ఆందోళనలు ఏమిటి?

- విశ్వాసులు దేవుని సూటిగా ఆరాధించుట.
- దేవుని వాక్యము ప్రతి విశ్వాసికి అందుబాటులో ఉండాలి.

4. ప్రతి వర్ణనతో సరిగా సరిపోవు సంస్కరణ కాలములోని సమూహాము(ల) ను గుర్తించండి.

- లేఖనములో నిషేధించబడని ప్రతి ఆరాధన ఆచారమును అనుమతించింది: **లూథరన్లు మరియు ఆంగ్లికన్లు**
- లేఖనములో చర్చించబడని ఆరాధన ఆచారములను అనుమతించలేదు: **కెల్వినిస్టులు**
- చాలా వరకు అచారమును తిరస్కరించారు. కొన్నిసార్లు వ్యక్తిగత కుటుంబములలో ఆరాధించారు: **అనబాప్టిస్టులు మరియు ప్యూరిటన్లు**

5. స్వతంత్ర సంఘ ఆరాధనలోని మూడు లక్షణములను వ్రాయండి.

- ప్రసంగము కేంద్రముగా ఉండినది.
- సంఘముగా పాలుపంచుకొనుట ప్రాముఖ్యముగా ఉండేను.
- ఆరాధన అంతా ప్రజల భాషలో ఉండేది.

6. ఆదిమ మెథడిస్ట్ ఆరాధనలోని మూడు ఉద్ఘాటనలను తెలుపండి. (ఏవైనా మూడు)

    - ప్రసంగము
    - తరచుగా బల్లలో పాలుపంచుకొనుట
    - పాటలు పాడుట
    - చిన్న సమూహములు
    - సామూహిక ఆరాధన
    - సువార్త ప్రకటన

7. ఆదిమ అమెరికాలోని ఆరాధనలోని మూడు గుణములను తెలుపండి. (ఏవైనా మూడు)

    - డినామినేషన్లు నుండి అధికారిక ఆరాధన రకముల నుండి స్వాతంత్ర్యము
    - బల్లలో పాలుపంచుకొనుటకు అరుదైన అవకాశములు
    - వాక్యమును ప్రకటించుట
    - ఉజ్జీవముగా పాడుట
    - ప్రార్థన, సువార్త ప్రకటన, మరియు ఉజ్జీవము

8. మీరు కంటస్థం చేసిన కీర్తనలు 100:1-5ను వ్రాయండి.

    (కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 6

## ఆరాధనలో సంగీతం

1. బైబిలులో నుండి మూడు పాటలను వ్రాయండి.

    (ఈ పాఠములో ప్రస్తావించబడిన యే పాటలనైనా)

2. ఏ నమ్మకము వలన లవొదికయ సభ సంఘముగా కలిసి పాడుటను నిషేదించింది?

    వ్యక్తిగత విశ్వాసికి లేఖనములను వ్యక్తిగతముగా వ్యాఖ్యానించు సామర్ధ్యత లేక ధన్యత లేదు అను నమ్మకము.

3. మన ఆరాధన సంగీతములో కనబడవలసిన రెండు వేదాంతశాస్త్ర నియమములను వ్రాయండి.

    - విశ్వాసి యొక్క యాజకత్వము
    - సంఘము యొక్క ఐక్యత

4. ఆరాధనలో సంగీతము కొరకు నాలుగు ఆచరణాత్మక కారణములను వ్రాయండి.

    - సంగీతము మనస్సుతో మాట్లాడుతుంది.
    - సంగీతము హృదయముతో మాట్లాడుతుంది.
    - సంగీతము శరీరముతో మాట్లాడుతుంది.
    - సంగీతము చిత్తముతో మాట్లాడుతుంది.

5. ఆరాధన కొరకు మనము ఎంచుకొను సంగీతమును నిర్దేశించు నాలుగు నియమములను వ్రాయండి. (ఏవైనా నాలుగు)

    - ఆరాధన సంగీతములోని మాటలు సత్యమును స్పష్టముగా తెలియపరచాలి.
    - ఆరాధన సంగీత శైలులు భిన్నముగా ఉండవచ్చు.
    - ప్రతి శైలి ప్రతి సందర్భము కొరకు తగినది కాదు.
    - మన ఆరాధన సంగీతములో సమతుల్యత ఉండాలి.
    - సంఘములో అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము సమూహముగా కలిసి పాడుట అయ్యున్నది.
    - సంగీతము పాటలోని మాటలకు అనుగుణంగా ఉండాలి.

6. కొలస్సీ. 3:16లో ఏ మూడు రకముల పాటలను పౌలు వ్రాశాడు?

    - కీర్తనలు
    - పద్యములు
    - ఆత్మ సంబంధమైన పాటలు

7. మన ఆరాధన సంగీతమునకు అత్యున్నతమైన పరీక్ష ఏమిటి?

    దేవుని మహిమ

**8.** బైబిలులోని పాటల ఆధారంగా, విభిన్నమైన శ్రోతలతో సంగీతము మాట్లాడవలసిన మూడు విధానములను వ్రాయండి.

- సంగీతము దేవుని స్తుతించాలి.
- సంగీతము సంఘమునకు సత్యమును ప్రకటించాలి.
- సంగీతము లోకమునకు సువార్తను ప్రకటించాలి.

**9.** ఆరాధన సంగీతము యొక్క ఉద్దేశ్యమును గూర్చి కొలస్సీ. 3:16 ఏమి బోధిస్తుంది?

మన ఆరాధనలో మనము ఒకరికొకరము బోధించాలి మరియు హెచ్చరించుకోవాలి.

**10.** మీరు కంటస్థం చేసిన కొలస్సీ. 3:15-17ను వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 7

## ఆరాధనలో లేఖనము మరియు ప్రార్థన

1. ఆరాధనలో లేఖనము యొక్క ప్రాముఖ్యతను చూపు మూడు ఉదాహరణలను ఇవ్వండి.

    - వాక్యమును చదువుట బైబిలు ఆరాధనలో ప్రాముఖ్యమైనదిగా ఉండినది.
    - వాక్యమును ప్రకటించుట బైబిలు ఆరాధనలో ప్రాముఖ్యమైయుండినది.
    - వాక్యమును ప్రకటించుట సంఘ చరిత్రలో ప్రాముఖ్యముగా ఉండెను.

2. లేఖనము ఉపయోగించబడగల ఆరాధనలోని మూడు భాగముల పేర్లను ఇవ్వండి. (ఏవైనా మూడు)

    - కూడిక యొక్క ఆరంభ మాటలు
    - కానుకల కొరకు ఆహ్వానము
    - సంగీతములోని మాటలు
    - ప్రార్థన

3. *ప్రసంగము ఆరాధన* అను నియమమునకు నాలుగు ఆచరణాత్మక అంతర్భావములను తెలుపండి.

    - ప్రసంగము కొరకు జాగ్రత్తగా సిద్ధపడుట అవసరమైయున్నది.
    - ప్రసంగము సంఘ ప్రజల నుండి ప్రతిస్పందనను కోరుతుంది.
    - ప్రసంగము ప్రసంగీకుని నుండి ప్రత్యుత్తరమును కోరుతుంది.
    - ప్రసంగీకుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి.

4. బహిరంగ ఆరాధనలో ప్రార్ధనను ఒక అర్థవంతమైన భాగముగా చేయుటకు మూడు ఆచరణాత్మక సూచనలను ఇవ్వండి. (ఏవైనా మూడు)

    - మీ వ్యక్తిగత ప్రార్థనా జీవితమును బలపరచుకోండి.
    - ఎలా ప్రార్థించా లో నేర్చుకోండి.
    - లేఖనములోని మాటలను ప్రార్థించండి.
    - దేవునితో సహవాసము చేయుట మీద దృష్టిపెట్టండి.
    - మీ ప్రాధాన్యతలను దేవుని ప్రాధాన్యతలతో జతకలుపుము.
    - దేవునితో మాట్లాడండి, సంఘ ప్రజలతో కాదు.

5. ఆరాధించుచు ఇచ్చుటను గూర్చి నాలుగు వేదాంతశాస్త్ర నియమాలను వ్రాయండి.

    - ఆరాధనలో ఇచ్చుట కృప ద్వారా పురికొల్పబడుతుందిగాని, భయము ద్వారా కాదు.
    - ఆరాధనలో ఇచ్చుట ప్రతిఫలము ద్వారా పురికొల్పబడదుగాని, ప్రేమ ద్వారా పురికొల్పబడుతుంది.
    - ఆరాధనలో ఇచ్చుట ఔదార్యముగా ఉంటుందిగాని, పిసినారితనముగా ఉండదు.
    - ఆరాధనలో ఇచ్చుట తగ్గింపు స్వభావము ద్వారా పురికొల్పబడుతుందిగాని, గర్వము ద్వారా కాదు.

6. ఇచ్చుటను ఒక ఆరాధన కార్యముగా చేయుటకు నాలుగు ఆచరణాత్మక ఆలోచనలను వ్రాయండి. (ఏవైనా నాలుగు)

- కానుకలలో ఉద్ఘాటన అవసరతల మీదగాక, ఆరాధన మీద ఉండాలి.
- కానుక అనునది స్వయంగా ఆరాధన కూడికలో భాగమైయుండాలి.
- తల్లిదండ్రులు ఆరాధనలో ఇచ్చు కార్యమును పిల్లలకు పరిచయం చేయాలి.
- కానుకల సమయములోని సంగీతము ఆరాధన అయ్యుండాలి.
- కానుక తరువాత సమర్పణ ప్రార్థన ఉండాలి.
- సంఘ నాయకులు ప్రజలు ఇచ్చు బహుమానములకు మంచి ఉగ్రాణాధిపతులుగా ఉండాలి.

7. 1 కొరింథీ పత్రికలో గుర్తించబడిన ప్రభువు బల్లలోని రెండు విషయములను వ్రాయండి.

- మనము క్రీస్తు మరణమును వెనుదిరిగి చూస్తాము.
- మనము క్రీస్తు యొక్క రాకడ కొరకు ఎదురుచూస్తాము.

8. మీరు కంటస్థం చేసిన మత్తయి 6:5-8ని వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 8

## ఆరాధన ప్రణాళికను సిద్ధపరచుట మరియు నడిపించుట

**1.** ప్రసంగము మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని రెండు ముఖ్య భాగములను తెలుపండి.

- సత్యమును ప్రకటించుట: పాటలు, లేఖనము, ప్రసంగం
- సత్యమునకు ప్రతిస్పందన: **ఆహ్వానము, కానుక, చివరి పాట**

**2.** ఆరాధనలో దేవుని ప్రజలు చేయు కార్యములు మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని నాలుగు ముఖ్య భాగములను తెలుపండి.

- దేవుని ప్రజలు కూడుకొనుట: **ఆరాధన కొరకు పిలుపు, స్తుతి పాటలు, ప్రార్థన**
- దేవుని ప్రజలు వాక్యమును వినుట: **లేఖన పఠనము మరియు ప్రసంగము**
- దేవుని ప్రజలు వాక్యమునకు స్పందించుట: **ఆహ్వాన పాట, కానుక**
- దేవుని ప్రజలు పంపబడుట: **చివరి పాట, ఆశీర్వాదము**

**3.** 95వ కీర్తన మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని మూడు ముఖ్య భాగములను తెలుపండి.

- ఆనందముతో కృతజ్ఞతలు చెల్లించుచు ప్రవేశించుట: **ఆరాధన కొరకు పిలుపు, స్తుతి పాటలు**
- గౌరవనీయమైన ఆరాధనలో కొనసాగుట: **పవిత్రపరచు కీర్తనలు, ప్రార్థన**
- దేవుని స్వరమును వినుట: **లేఖనము మరియు ప్రసంగము**

**4.** సమతుల్యమైన ఆరాధనను గూర్చి ఏ మూడు విషయములను మనము గుర్తుంచుకోవాలి?

- సమతుల్యమైన ఆరాధన మన మధ్య దేవుని ఔన్నత్యమును మరియు దేవుని సన్నిధిని రెంటిని చూపుతుంది.
- సమతుల్యమైన ఆరాధన సమోహికమైనది మరియు వ్యక్తిగతమైనది.
- సమతుల్యమైన ఆరాధనలో సుపరిచితమైన మరియు నూతనమైన విషయములు భాగమైయున్నవి.

**5.** ఆరాధన కొరకు ఒక బైబిలు పద్ధతిలో, మన ఆరాధనకు శ్రోతలు ఎవరు?

దేవుడు

**6.** ప్రభావవంతమైన ఆరాధన నాయకుని యొక్క మూడు లక్షణములను వ్రాయండి. (ఏవైనా మూడు)

- ఆత్మీయ వివేచన
- సున్నితత్వము
- సహకారము
- జ్ఞానము
- వివేకము
- సహనం
- వినయము
- సృజనాత్మకత
- క్రమశిక్షణ
- నైపుణ్యత

7. మనము ఆరాధనను నియంత్రించుచున్నాము అనుటకు మూడు గురుతులు ఏవి? (ఏవైనా మూడు)

- భావనలను ఆరాధనగా పరిగణించినప్పుడు
- హృదయములో మార్పు కలుగుటకు ఉన్నతమైన భావనలు అవసరమని మనము ఊహించినప్పుడు
- ఒక శారీరిక కార్యమును ఆరాధనతో సమానము చేసినప్పుడు
- పేరొక స్థలము లేక సమయములో దేవుడు చేసినదానిని అనుకరించుటకు ప్రయత్నించినప్పుడు
- ప్రజల యొద్ద నుండి మనము పొందు స్పందన ఆధారముగా మన పరిచర్యను మనము కొలచుటకు ప్రయత్నించినప్పుడు

8. మీరు కంటస్థం చేసిన 2 దిన. 5:13-14ను వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 9

## ఇతర ప్రశ్నలు

1. మన సాంస్కృతిక ఇష్టతలకు భంగము కలిగించు, కాని బైబిలు నియమములను ఉల్లంఘించని ఆరాధన అలవాట్లకు మనము ఎలా స్పందించాలి?

    వారికి నచ్చిన విధముగా ఆరాధించుటకు మనము ఇతరులకు అనుమతి ఇవ్వాలి.

2. మన సంస్కృతిలో ఆమోదించబడి, లేఖనమునకు విరుద్ధముగా ఉన్న ఆరాధన అలవాట్లకు మనము ఎలా స్పందించాలి?

    మన సంస్కృతి యొక్క ఆకాంక్షల కంటే ఎక్కువగా మనము లేఖనమునకు విధేయత చూపాలి.

3. మన సంఘ ఆరాధన మరియు చుట్టు ఉన్న సంస్కృతుల మధ్య సంబంధమును అర్థము చేసుకొనుటకు యే మూడు ప్రశ్నలను మనము అడగాలి?

    - ఇక్కడ ఎవరు ఉన్నారు?
    - ఇక్కడ ఎవరు ఉండేవారు?
    - ఇక్కడ ఎవరు ఉండాలి?

4. రోమా. 14 నుండి, ఆరాధనకు సంబంధించిన మూడు నియమములను వ్రాయండి.

    - ప్రశ్నార్థకమైన విషయములను గూర్చి ఇతరులకు తీర్పుతీర్చవద్దు.
    - బలహీనులు పడిపోవుట కారణము కావద్దు.
    - విశ్వాసము ద్వారా కార్యములు చేయండి, సందేహముతో కాదు.

5. పలుతరముల ఆరాధన కొరకు మూడు పరిగణలను వ్రాయండి.

    - లేఖనములో, ఆరాధన పలుతరములకు చెందినది.
    - పలు తరముల ఆరాధన క్రీస్తు శరీరమును ఐక్యపరుస్తుంది.
    - పలుతరముల ఆరాధన ద్వారా, విశ్వాసము తరువాతి తరమువారికి అందించబడుతుంది.

6. ఆరాధనలో భావనలకు సంబంధించిన రెండు పొరపాట్లను వ్రాయండి.

    - ఆరాధనలో భావనలను తిరస్కరించుట
    - ఆరాధనలో భావనలను అతిగా-ఉద్ఘాటించు

7. మీరు కంటస్థం చేసిన 1 కొరింథీ. 14:15-17ను వ్రాయండి.

    (కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)

# పాఠం 10

## ఆరాధనా జీవనశైలి

**1.** మీరు కంటస్థం చేసిన 1 కొరింథీ. 10:31ని వ్రాయండి.

(కంటస్థ వాక్యమును బైబిలుతో పోల్చి చూడండి.)